# ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయ విహారం

హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజాకలం ప్రతినిధి):

దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్" పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కొత్తపేట శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆరవ తరగతి చదువుతున్న నీలి ఉత్తమ





ప్రతిభను చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. మొదటి, మూడవ, నాల్గవ – ఐదవ స్థానాలలో నిలిచిన విద్యార్థులను " లెనోవా టాబ్" మెడల్స్, సర్టిఫికెట్స్ లతో సత్కరించడం. జరిగింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ మెరిట్ సర్టిఫికెట్ బంగారు పతకాలు అందించడం జరిగింది, దిల్ సుఖ్ నగర్ జోన్ A-G.M. సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్ది, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణప్రియ గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతిభాపాటవాలను వెలికి తీయడమే శ్రీ చైతన్య విద్యాసంస్థల గొప్పతనం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రవీందర్ రెడ్డి గారు, కో– ఆర్డినేటర్ జితేందర్ గారు, పాఠశాల డీన్ రామశర్మ గారు, సి–బ్యాచ్ ఇంచార్జ్ సోమయ్య గారు, ప్రైమరీ ఇంచార్జ్ భాగ్యలక్ష్మి గారు, ఏ.ఓ.గుణశేఖర్ గారు , ఒలంపియాడ్ ఇంచార్జ్ శ్రీనివాస్ గారు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భ్రమరాంబికాదేవి వార్షిక కుంభోత్సవం

## – అధికారుల సమీక్ష

శ్రీశైలం : నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఈనెల 26 న శ్రీభ్రమరాంబికాదేవి అమ్మవారికి వార్షిక కుంభోత్సవం జరగనుంది. ఈ కుంభోత్సవ ఏర్పాట్లపై స్థానిక రెవిన్యూ,పోలీస్ అధికారులతో ఆలయ ఈవో పెద్దిరాజు సమన్వయ సమావేశం పరిపాలన భవనంలో నిర్వహించారు. ఈసమావేశంలో ఆలయ ఈవో పెద్దిరాజు మాట్లాడుతూ 26న జరిగే కుంభోత్సవం రోజు అమ్మవారికి సాత్విక బలిగా గుమ్మడి, కొబ్బరి,నిమ్మకాయలు సమరపిస్తామన్నారు.అలానే క్షేత్రంలో జీవహింస నిషిద్ధం కారణంగా జంతు,పక్షు బలులు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు జంతుబలి నిషేధానికి పోలీస్,రెవెన్యూ సిబ్బంది కూడా వారి తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలని కోరారు అలానే దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది కూడా తనిఖీ కోసం ఏర్పాటు చేస్తామన్నారు.ముందు రోజు రాత్రి నుండే ఆలయ మాడవీధులు,అంకాళమ్మ, పంచమఠాలు,మహిషాసురమర్ధిని ఆలయం వద్ద సిబ్బందికి గస్తీకి ప్రత్యేక విధులు కేటాయిస్తామన్నారు. జంతుబలులు జరగకుండా దేవస్థానం టోల్ గేట్ వద్ద ప్రత్యేక తనిఖీ ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ,పోలీస్ అధికారులకు సూచనలు చేశారు జంతుబలి నిషేధాన్ని భక్తులలో అవగాహన కోసం క్షేత్ర పరిధిలో పలుచోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.అమ్మవారి కుంభోత్సవం క్షేత్ర పండుగ కారణంగా ఆరోజు అమ్మవారి దర్శనానికి స్థానిక భక్తులు పొట్టతే కారణంగా క్యూలైన్లలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తొక్కిసలాటలు లేకుండా చూడాలన్నారు.అలానే కుంభోత్సవం రోజు సుండిపెంటలో మద్యం దుకాణాలు కూడా నిలిపివేసేలా జిల్లా కలెక్టర్ ని కొరతమని దేవస్థానం ఈవో పెద్దిరాజు తెలిపారు.


# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను





# వాటాదారులకు అధిక నాణ్యత శిక్షణను అందించడానికి

# జి.యస్.ఐ శిక్షణా సంస్థ

# కట్టుబడి ఉంది









## వ్యూహాత్మక, అరుదైన మరియు కీలకమైన ఖనిజాల అన్వేషణ పై జి.యస్.ఐ శిక్షణా సంస్థ కార్యాలయంలో శిక్షణ కార్యశాల ప్రారంభం




హైదరాబాద్, నాగోల్ బండ్లగూడ ఏప్రిల్ 22 (ప్రజాకలం ప్రతినిధి):

జి.యస్.ఐ శిక్షణా సంస్థ కార్యాలయంలో 22-04-2024 నుండి 25-04-2024 వరకు "నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ (NGDR) పోర్టల్ & కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణ యొక్క అధునాతన సాంకేతికతలు" అంశంపై శిక్షణ కార్యశాలని నిర్వహిస్తోంది. సంజయ్ లోహియా, అదనపు కార్యదర్శి, గనుల మంత్రిత్వ శాఖ 4 రోజుల శిక్షణ కార్యశాలని శ్రీ. జనార్దన్ ప్రసాద్, డైరెక్టర్ జనరల్ మరియు డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు శ్రీ. వివేక్ కుమార్ శర్మ, డైరెక్టర్ సమక్షంలో ప్రారంభించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్, డైరెక్టర్లు, కోర్ ఫ్యాకల్టీ సభ్యులు మరియు అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖనిజ అన్వేషణ ప్రాజెక్టులకు ముఖ్యంగా వ్యూహాత్మక, అరుదైన మరియు క్లిష్టమైన ఖనిజాల అన్వేషణ కు జియో సైంటిస్టులకు అవసరమైన జ్ఞానం మరియు సాధనాలను అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిక్షణ కార్యశాల మొదటి రోజు "నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ (NGDR) పోర్టల్ గురించి శిక్షణతో ప్రారంభమవుతుంది. తదుపరి మూడు రోజులు వ్యూహాత్మక, అరుదైన మరియు క్లిష్టమైన ఖనిజాల అన్వేషణ కు కావాల్సిన అధునాతన పద్ధతులపై శిక్షణ ఉంటుంది. లోహియా, అదనపు కార్యదర్శి మాట్లాడుతూ నేషనల్ మినరల్ ఎక్స్ప్లోరేషన్ ట్రస్ట్ (NMET) కి సమర్పించేటప్పుడు ప్రాజెక్ట్ ప్రతిపాదనల రూపకల్పన మరియు ఆమోదం సమయంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి పాల్గొనేవారితో చురుకుగా సంభాషించారు. కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణలో అధునాతన పద్ధతులపై వాటాదారులకు అధిక నాణ్యత శిక్షణను అందించడానికి జి.యస్.ఐ శిక్షణా సంస్థ కట్టుబడి ఉంది అని డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ విభాగాధిపతి అన్నారు. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర గనుల మంత్రిత్వ శాఖలు మరియు ఇతర ప్రైవేట్ నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్ప్లోరేషన్ ఏజెన్సీల నుండి మొత్తం 64 మంది భూ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు అని డాక్టర్. మల్లేష్ గంజి, ప్రజా సంబంధాల అధికారి, తెలియజేశారు.

# పెద్దపల్లి పార్లమెంట్‌లో కాంగీ"రేస్"



### బిజెపిలో వర్గ పోరు... టిఆర్ఎస్ లో నాయకత్వలేమి...
### త్రిముఖ పోటీలో గెలిచేది ఎవరు నిలిచేది ఎవరు...
### విజయ హస్తమే అంటున్న రాజకీయ విశ్లేషకులు

పెద్దపల్లి : అంతా అనుకున్నట్టుగా జరిగితే ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి స్థానం నుండి పోటీ చేసే అభ్యర్థుల విజయాల్లో మొదటగా చెప్పుకోవాల్సింది టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు. పరిస్థితులు అనుకూలించక తలకిందులై టిఆర్ఎస్ పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. ఇక కేంద్రంలో మోడీ ప్రభంజనం ఈసారి 400 పైచిలుకు ఎంపీ స్థానాలను దక్కించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళుతు న్నారు. అంతట పరిస్థితులు ఒకరకంగా ఉంటే పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో మాత్రం పరిస్థితులన్నీ తలకిందులుగా కనిపిస్తున్నాయి.

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇక్కడ అధికా రంలో ఉండటం అలాగే పెద్దపల్లి ఏడు నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ గెలుపొ ందడం ఇక్కడి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థికి వెయ్యి ఏనుగుల బలం వచ్చి నంతగా మారింది. కాంగ్రెస్ కు కంచుకో టగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాక వెంకట స్వామి వంశీయులకే మళ్లీ అవకాశం దక్కడం గెలుపు నల్లేరు మీద నడకే అంటున్నారు. మూడో తరానికి అవకాశం కల్పిస్తూ కాంగ్రెస్ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని వమ్ము చేయకుండా గడ్డం వంశీకృష్ణ కూడా అదే స్థాయిలో తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. యువతను ప్రజానాడిని అందిపుచ్చుకొని తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇటు ప్రధాన అసెంబ్లీ స్థానాలైనా బెల్లంపల్లి, చెన్నూరు స్థానాలు ఆయన పెద్దనాన్న, తండ్రి వినోద్ వివేకుల స్థానాలు బలంగా ఉండడం వారికి అన్ని రకాలుగా పారిశ్రామిక ప్రాంతం కలిసి రావడం కూడా వంశీ గెలుపులో కీలక పాత్ర పోషించనున్నది. ఇక టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విషయానికి వస్తే సౌమ్యుడు, అందర్నీ కలుపుకుపోయే తత్వం ఉన్న నాయకుడైనా కూడా ఆది నాయకత్వం బలహీనం కావడంతో ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారనే చర్చ జోరుగా సాగుతున్నది. కానీ ఓ వర్గం వారు మాత్రం కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ ఇటు బిజెపి పార్టీకి అటు బిఆర్ఎస్ పార్టీకి దగ్గరగా ఉన్నట్టుగా అనిపిస్తున్నా, చివరి సమయంలో ఆ వర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చు తారని రాజకీయ విశ్లేషకుల అంచనా.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు మహిళల ఓట్లు రాబట్టు తాయనే ధీమా కూడా కనిపిస్తున్నది. ఇక బిజెపి విషయానికి వస్తే కేంద్రంలో బిజెపి ఎంత బలంగా ఉన్నా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాత్రం బిజెపిలో అంతర్గత పోరు వర్గాల చీలికలతో సతమవుతున్నది. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం ఈ పోరు మరింత ఎక్కువ కనిపిస్తున్నదనే చెప్పాలి. ఈసారి బిజెపి పార్టీ హిందుత్వ ఎజెండాపై జోరుగా ప్రచారం చేస్తున్నది. హిందువుల ఓట్లు అధిక సంఖ్యలో పడతాయని అలాగే ఓ వర్గంలోని మహిళల ఓట్లు ప్రధానంగా పడుతాయని ఆశిస్తూ ప్రచారాన్ని తమ దైన శైలిలో ముందుకు తీసుకెళ్తున్నారు. బిజెపి పార్టీ మోడీ పథకాలపై ప్రజల్లో ఇప్పుడిప్పుడే సరైన అవగాహనకు వస్తున్న తరుణంలో ఇక్కడి నాయకత్వ లోపం ప్రధాన సమస్యగా కనిపిస్తున్నది. రాజకీయ చదరంగంలో ఎన్నో ఎత్తు పల్లాలను చూసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు.

ఏది ఏమైనా ఒక యువనేత చేతిలో సీనియర్ నాయకులు ఓడిపోనున్నారని ప్రచారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతున్నది. అదికూడా రెండు లక్షల పై చీలుకు మెజార్టీ సాధిస్తాడని గంటాపదంగా కాంగ్రెస్ నాయకులు నొక్కి వక్కానిస్తున్నారు.

# రామవరప్పాడులో యార్లగడ్డ ప్రచారం

గన్నవరం : రామవరప్పాడులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు పాల్గోన్నారు. అభివృద్ధి సంక్షేమం కావాలి అంటే తెలుగుదేశం పార్టీ రావాలి. రోడ్లు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కోసం ఎదురు చూస్తున్నాయి. పోలవరం అమరావతి చంద్రబాబు కోసం ఎదురుచూస్తోంది. జగన్మోహన్ రెడ్డి గన్నవరంలో నా గురించి విమర్శించలేదు కాబట్టి నా మంచితనం అర్థం చేసుకున్నాడు. వైయస్సార్ కార్యకర్తలకు కూడా మంచే చేస్తాను గానీ చెడు చెయ్యను. రామరపాడు ఫ్లైఓవర్ నిర్మించి తీరుతా. ఎనికెపాడు వంతెన కూడా నిర్మించి తీరుతానని అన్నారు. దొంగ ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి సిద్ధపడ్డారు. మేము 15 వేల ఇళ్ల పట్టాలు చంద్రబాబు వచ్చిన ఆరు నెలల్లోపు ఇస్తాం. వైసిపి నాయకులు పంచిన పట్టాలు దొంగ పట్టాలు మీడియా సోదరులు కూడా గమనించాలని అన్నారు.

# కొడుకు కోసం తల్లి

నెల్లూరు : నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఆయన తల్లి కాకర్ల ప్రమీలమ్మ వింజమూరులో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మోటచింతల పాలెం, చిట్టేటిమిట్ట కాలనీలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చేయాలంటే కాగల సురేష్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొంగటి రఘునాథరెడ్డి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ గూడా నర్సారెడ్డి బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు